ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—72127 Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

టెరిన్-టెరికాట్
మరియు
ఉలెన్-సూటింగులు
ఆధునిక నమూనాల కొని పెద్దవారుకూడా
అందంగా వుండవచ్చును.
DAYAL'S TILAK ROAD HYDERABAD
తిలక్ రోడ్, ఆర్డర్ సప్లయర్,
హైదరాబాద్, ఫోన్ 75975
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

మా వస్త్రాలు మిమ్ముల
ఆకర్షిస్తాయి
తేజూ మల్స్
టెక్స్‌టైల్ ఎంపోరియం
గాంధీ విగ్రహం వద్ద
ఎస్. డి. రోడ్ సికింద్రాబాద్
(AESPEE)

112180

సంపుటి : 10 సంచిక 254 * సికిందరాబాద్ 18—6—1970 గురువారం * 8 పేజీలు : 12 పైసలు

నగరంలోని 1482 పారిశ్రామిక గృహాలు రాయితీ ధరల్లో అమ్మకం

రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

హైదరాబాద్, జూన్ 17

ప్రభుత్వ సహాయంతో నిర్మించిన పారిశ్రామిక కార్మికుల గృహాలు మరి కొన్నింటిని అద్దె- కొనుగోలు పద్ధతిపై కేటాయించాలని రాష్ట్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

ప్రభుత్వం నేడు తీసుకొన్న నిర్ణయం మేరకు 1482 గృహాలను అద్దె కొనుగోలు పద్ధతిలో కేటాయిస్తారు.

పరిశ్రమలలోని 122 ఇళ్లను ఈ విధంగా కేటాయించడానికి మంత్రి వర్గం ఇదివరకే నిర్ణయం తీసుకొన్నది. ఇందులో 1180 ఒక గది భాగాలు 402 ఇళ్లు రెండు గదులవి.

పథకాన్ని నిర్ణయం మేరకు ఇప్పుడు ఆయా గృహాలలో ఉన్నవారికి వారిని స్వంతం చేసుకునే అవకాశం కలుగుతుంది.

ఈ నెల ఒకటవ తేదీనాటికి, ముషీరాబాద్, చిక్కడపల్లి, సీతాఫల్‌మండి, విద్యానగర్, బషీర్‌బాగ్ ప్రాంతాలలోని పారిశ్రామిక గృహాలలో ఉంటున్నవారికి ఇట్టి అవకాశం పరిమితమైంది.

ముషీరాబాద్‌లో 84 ఇళ్ళు ఒక గదివి, చిక్కడపల్లిలో 421 ఇళ్ళు ఒక్క గదివి, 221 ఇళ్ళు రెండు గదులవి, సీతాఫల్‌మండిలో 228 ఇళ్ళు రెండు గదులవి, విద్యానగర్‌లో 260 ఇళ్ళు రెండు గదులవి, జమిస్తాన్‌పూర్‌లో 148 ఇళ్ళు రెండు గదులవి.

అధికసంఖ్యలో పుస్తక విక్రయశాలలు

గుంటూరు సభలో ఆరుద్ర సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు జూన్ 17

"సర్వోదయ పబ్లిషర్స్" సానికి శాఖకు శ్రీ కె. సచ్చిదానందమూర్తి ఇటీవల ప్రారంభోత్సవం చేసారు. శ్రీ ఆరుద్ర అధ్యక్షత వహించారు.

ప్రచురణ సంస్థలతోపాటు పుస్తక విక్రయశాలలను అధిక సంఖ్యలో నెలకొల్పాలని శ్రీ ఆరుద్ర అన్నారు.

కేవలం పాఠ్యపుస్తకాల ప్రచురణతోనే తృప్తిపడక సాహిత్య, తాత్త్విక పుస్తకాలను ప్రచురించాలని శ్రీ సచ్చిదానందమూర్తి సూచించారు.

ప్రారంభంలో శ్రీ రామమోహన రావు అధితులకు స్వాగతం చెప్పారు.

రాష్ట్ర సమైక్యతను బలపరచిన పోటరకు యాదగిరి అభినందన

హైదరాబాద్, జూన్ 17 పి.టి.ఐ

ఖైరతాబాద్ నియోజకవర్గంలో జరిగిన అధికార కాంగ్రెస్ బలపరచిన పోటీలో ఓడిపోయిన అభ్యర్థి శ్రీ ఎస్. యాదగిరి ఒక ప్రకటనలో సమైక్యతకు ఒత్తిడులు, అత్యాచారాలను వైతం పక్కకు నెట్టకుండా కాంగ్రెస్ కోసం, ఎన్నడూ ఆంధ్రరాష్ట్రంకోసం తనకు అమూల్యమైన వోట్లు వేసినవారికి సహాయ సహకారాలు అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాస్వామ్యంలో విశ్వాసంతో వాగ్ హింసకు, దౌర్జన్యాలకు లోనుకాకుండా, చట్టబద్ధంగా జీవించే శాంతిప్రియులైన పౌరులందరికీ రక్షణ కల్పించడానికి పోలీసులు తీసిన కిటుకుటాలు చేసినప్పటికీ కూడా తెలంగాణ ప్రజా సమితి కార్యకర్తలు పెరించి లొంగదీసుకోవడానికి ప్రయత్నించారని పోలింగు రోజున కూడ నియోజకవర్గ మంతటా బెదిరింపులను గురించి ఎంతో మంది పిర్యాదు చేశారని ఆయన అన్నారు.

పోటరు ప్రజాస్వామిక విరుద్ధమైన దుష్కార్యాలకు ఎదురొడ్డి తనకు వోటు చేసిన ఆంధ్ర- తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన కొన్ని విజ్ఞతను ప్రదర్శించారని అందుకు వారికి అభినందిస్తున్నానని ఆయన అన్నారు.

రాష్ట్ర సమైక్యతకు దోహదం చేకూర్చాలని ఆయన ఖైరతాబాదు నియోజకవర్గం వోటర్లందరికీ విజ్ఞప్తి చేశారు.

జూలై 21న శాసనసభ సమావేశాలు ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17

రాష్ట్ర శాసనసభ నిర్ణీత సమావేశాలు జూలై 21వ తేదీన ప్రారంభమవుతాయి.

రాష్ట్ర మంత్రివర్గం నేడు సమావేశమై ఈ నిర్ణయాన్ని తీసుకొన్నది.

విధానసభ సమావేశాలు జూలై 21వ మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతాయి.

లండన్‌నుండి "ఉర్దూ మిలాప్" ప్రచురణకు ఏర్పాట్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17

ఈ సంవత్సరం స్వాతంత్ర్యదినం నాటినుండి ఉర్దూ మిలాప్ పత్రికను లండన్ నుండికూడా ప్రచురిస్తారు. ఈ పత్రికలో రెండు కాలాలు హిందీ, రెండు కాలాలు ఉర్దూ లిపిలోకూడా వార్తలు ఉంటాయి.

ఇది బిటన్ నుండి వెలువడే తొలి భారతీయభాషా పత్రిక కాగలదు.

ప్రస్తుతం మిలాప్ పత్రిక హైదరాబాద్, ఢిల్లీ, జలంధర్ కేంద్రాలనుండి వెలువడుతున్నది. హైదరాబాద్ నుండి హిందీ మిలాప్ పత్రికకూడా వెలువడుతున్నది.

పత్రిక ప్రచురణకు లండన్‌లో ఏర్పాట్లుపూర్తిచేయడానికి మేనేజింగ్ ఎడిటర్ శ్రీ యుధ్వీర్ యీ నెల 2వ తేదీన లండన్‌కు బయలుదేరి వెడుతున్నారు. పత్రికానికి చెందిన సీనియర్ ఉర్దూ జర్నలిస్టు శ్రీ ఫదా లండన్ నుండి పత్రికా ప్రచురణలో శ్రీ యుధ్వీర్‌కు సహాయం చేస్తారు.

లండన్‌లో, ఇతర యూరోప్ దేశాలలోను నివసించే భారతీయ, పాక్ పౌరులకు భారతదేశంలోని యదార్థ పరిస్థితులను తెలియచేయాలనే ఉద్దేశ్యంతో యీ పత్రికను లండన్‌నుండి ప్రచురించాలనిర్ణయించామని ఆయన చెప్పారు.

పత్రికా విలేకరులపట్ల సిహనౌక్ అనుకూల దళాల ఉదార ప్రవర్తన

గెరిల్లాల చేతిలో చిక్కి విడుదలైన జర్నలిస్టుల ప్రకటన

సైగాన్ జూన్ 17 (రాయిటర్)

సిహనౌక్ అనుకూల దళాలు నిర్బంధించిన ముగురు అమెరికన్ పత్రికా విలేకరులను ఐదువారాల అనంతరం మొన్నరాత్రి విడుదల చేసారు వీరిలో ఒక మహిళకూడా ఉన్నారు.

వీరు ముగురు పేర్లు ఎలిజబెత్ పాండే (క్రిస్టియన్ సైన్స్ మానిటర్ విలేకరి) రిచర్డ్ డాడ్‌మన్ (సెయింట్ బాయిస్ బోస్టన్ డిస్పాచ్ విలేకరి) మైకెల్ మోరిస్ (డిస్పాచ్ ఇన్ కార్పొరేటెడ్ వారి సంస్థ విలేకరి)

సిహనౌక్ అనుకూల దళాల ఆధిపత్యంలో ఉన్న కాంబోడియా మెయిన్ జైళ్లలో వీరిని విడుదల చేశారు.

వారు దారిని వెళుతున్న ఒక దక్షిణ వియత్నాం ట్రక్కులో సైగాన్‌కు తిరిగి వచ్చారు.

మారి 1వ అదృశ్యమైన 23 మంది పత్రికా విలేకరులలో విడుదలైనవారు ఈ ముగురే. కొలంబియా టెలివిజన్ సంస్థ విలేకరి శ్రీ రామనాథ్ లేవితో సహా ముగురు క్షుతి చెందినట్లు తెలిసింది.

గెరిల్లాలు మొదటో తమను హింసిస్తూ అమెరికా ప్రభుత్వ ఏజెంటులుగా భావించి కొట్టారని అయితే తమను ప్రశ్నించిన వారు తమను గురించిన అవగాహనతో మర్యాదతో చూసి, మంచి ఆహారం ఇచ్చారని, ఈ ముగురు విలేకరులు తెలిపారు.

మిగతా విలేకరులను గురించి తాము కాంబోడియా జాతీయ దళం అధికారులను అడిగామని అయితే వారేమీ సమాధానం చెప్పలేదని విడుదలైన విలేకరులు మొన్నరాత్రి సైగాన్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

తిరుపు సానికి గ్రామస్థుల ఇళ్ళలో నివాసం ఏర్పాటుచేసారని, ఆమెరికా దక్షిణ వియత్నాం విమానదాడుల నుండి రక్షణ కూడా కల్పించారని ఆయన అన్నారు.

తమ అనుభవాలగురించి ప్రకటన చేయవలసిందిగా గెరిల్లాలు తమను కోరారని అయితే తమ భావాలకు విరుద్ధమైన దేదీ చెప్పమని వారు అడగలేదని ఈ విలేకరులు తెలిపారు.

సిహనౌక్ అనుకూల దళాల ఆధిపత్యంలోఉన్న ప్రాంతంలోతమను విడుదల చేసినపుడు వెయ్యిమంది గ్రామీణులు తమకు వీడ్కోలు చెప్పారని వారు తెలిపారు. అక్కడ జరిగిన సమావేశంలో ప్రసంగించినవ్యక్తులు "ఇండోచైనీలు నిక్సన్ ప్రభుత్వదురాక్రమణను వ్యతిరేకిస్తున్న అమెరికన్లకు తమ ధన్యవాదాలు తెలిపారని" వారు అన్నారు.

ఈ విలేకరులు మే 7న సిహనౌక్ అనుకూల దళాల ఆధిపత్యంలో ఉన్న కాంబోడియా ఆగ్నేయ ప్రాంతంలోని చిలకముక్కు ప్రాంతంలో ప్రవేశించినపుడు గెరిల్లాలు వారిని పట్టుకున్నారు.

బొంబాయిలో వర్షాలు తగుముఖం

బొంబాయి, జూన్ 17 యు.ఎస్.ఐ

బొంబాయి దాని చుట్టు ప్రక్కల ప్రాంతాలలో గత రెండు రోజులుగా ఎడతెరకుండా పడుతున్న వర్షాలు నేడు తగ్గుముఖం పట్టాయి. భారీ వర్షాల వల్ల నిన్న వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

వర్షాలు తగ్గుముఖం పట్టినందున పరిస్థితి నేడు మెరుగు పడినది.

ముఖ్యమంత్రివ్యాఖ్యపై రాజారామ్ ఖండన

హైదరాబాద్ జూన్ 17

ఖైరతాబాద్ నియోజకవర్గం మంత్రి ఓటర్లలో టి.సి.ఎస్. అభ్యర్థి శ్రీ నారాయణరావుకు మూడింట ఒకవంతు ఓట్లు మాత్రమే వచ్చినందున ఆ ఎన్నిక సమర్థనీయమేనని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్య చాలా విచిత్రమైనదని సమితి ప్రధాన కార్యదర్శి, శాసన సభ్యుడు శ్రీ జి. రాజారామ్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఏ ప్రజాస్వామిక ఎన్నికలలోనైనా పోలయిన మొత్తం ఓటులో అభ్యర్థికి ఏ శాతం ఓటు వచ్చినదని లెక్క పెట్టి తారతమ్యాలను నియోజకవర్గాలలో మొత్తం ఓటులో ఎన్ని అని కాదని ముఖ్యమంత్రి తమఅభ్యర్థి ఓటమి పట్ల కలిగిన బాధలో ఈ వాదనకు ఆశ్రయించి పోయి ఉండవచ్చని ప్రజాసమితి అభ్యర్థి 16 శాతం ఓటరు తేడు కొనడం స్వల్పమైన విషయం

(మిగతా 2వ పేజీలో)

'ఖైరతాబాద్ ఎన్నిక వాపపక్ష ప్రజాస్వామ్య శక్తులకు గుణపాఠం'

హైదరాబాద్ జూన్ 17

ఖైరతాబాద్ ఉప ఎన్నిక ఫలితాన్ని ప్రత్యేక తెలంగాణ వాదానికి అనుకూలంగా గాని సమైక్య రాష్ట్ర వాదానికి వ్యతిరేకంగా గాని వ్యాఖ్యానించడానికి వీలులేదని సమ్యుక్త సోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. ఎస్. మహేంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఖైరతాబాద్ ఉపఎన్నికలో సానికి పరిస్థితుల ప్రభావం ఉన్నదని బట్టి ఈ ఎన్నిక ఫలితం వామపక్షాలకు, ప్రజాస్వామిక శక్తులకు ఒక హెచ్చరిక అని అయిన అన్నారు.

వామపక్ష, ప్రజాస్వామ్య శక్తులు ఈ ఫలితంనుండి తగిన గుణపాఠాలు నేర్చుకోవాలని శ్రీ మహేంద్ర అన్నారు.

సరకుల రవాణాకు వీలుగా బకింగ్ హామ్ కాలువ విస్తరణ

హైదరాబాద్, జూన్ 17 (ఎ.ఎన్.ఎస్.)

జలమార్గ రవాణా విషయాలపరంగా నిన్న హైదరాబాదు వచ్చినకి వచ్చినపుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్షేత్రాల ఆ సంస్థానికి సమర్పించిన నివేదిక పత్రికలలో ఉత్తర బకింగ్ హామ్ కాలువను పెంచుతున్నట్లు జలమార్గ రవాణాకు దానిని అనుకూలంచేసే పథకాన్ని వాటిని ప్రణాళికలో చేర్చవలసిందిగా కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఈ సంస్థానాన్ని కలుసుకొని విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఈ పథకంక్రింద ఈ దిగువ పనులు చేయవలసి ఉన్నదని రాష్ట్రప్రభుత్వం కోరింది.

బకింగ్ హామ్ కాలువ వెడల్పును 20 అడుగులదాకా పెంచటం, ఆరడుగుల లోతు త్రవ్వాలి. ప్రస్తుతం ఈ కాలువ వెడల్పు 20 అడుగులే.

వెడల్పుచెయ్యటానికి, లోతుచెయ్యడానికి కావలసిన 14 ప్రధాన మిపనులు భరీలు చెయ్యడం;

ప్రస్తుతంఉన్న మురుగు పారకం తదితర పోర్యాలను అభివృద్ధిపరిచి అవి సక్రమంగా జరగేటట్లు చూడటం.

అవసరమైన ప్రతిచోట ఉత్తర బకింగ్ హామ్ కాలువకు పక్కన ఒడ్డును నిర్మించి మురుగు పారుదల నీటిని కాలువలో కలపకుండా ఏర్పాట్లు జరిపడం.

ప్రస్తుతంఉన్న రోడ్లను ప్రధాన గ్రామాలను కలుపుతూ మరో కాలువ రోడ్డు వంతెనలను నిర్మించడం

వస్తువుల రవాణాకోసం పెంచడం.

వస్తువుల రవాణా కోసం పెంచడానికి ప్రస్తుతంఉన్న గోదాములు పుతూ మళ్ళీ ఐదు జెట్టీలు కట్టలను నిర్మించడం గోదాములు జెట్టీకి, జెట్టినుండి గోదాములకు వస్తువుల రవాణాకు సులభం చేయడం;

కేటిల్ నిల్వుండికి, తిదితిరి నిల్వుండికి శాశ్వతి పథకి పోర్యాలను తాత్కాలిక పథకి పోర్యాలనూ ఏర్పాటు చేయడం; తిదితిరి చిల్లర పనులు

కార్యాలయ వసతులను, ఇనస్పెక్షను బంగళాలను నిర్మించడం.

బకింగ్ హామ్ కాలువలోగుగా ఉన్నప్పుడు దాటడానికి మరికొన్ని "బల్లకట్టులను" సమకూర్చడం.

ఈ పథకాలకు రు 19 కోటి రూపాయలు ఖర్చుకావలదని అంచనా.

చారు మజుందార్‌ను పోలిన మోసగాడు

కటక్, జూన్ 7 (యు.ఎస్.ఐ)

నక్సలైట్ నాయకుడు చారు మజుందార్ అనుకుని ఒరిస్సా పోలీసులు అరెస్టుచేసిన వ్యక్తి జనాన్ని మోసగించి డబ్బు చేసుకుంటున్న మామూలు దొంగ అని ఇప్పుడు తెలిసినది.

అయితే ఆ వ్యక్తికి చారుమజుందార్ పోలికలు ఉన్నాయి కనుక ఆయన ఒరిస్సా పోలీసులు మోసగించాడు దర్యాప్తుజరుగుతున్నది

మహబూబ్‌నగర్ జిల్లా గ్రామంలో పోలీసు కాల్పుల సంఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 17

మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపురం తాలూకాకుచెందిన పంల్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా కొట్లాటకు తలపడిన రెండు వర్గాలను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు.

కాల్పుల ఫలితంగా ఎవరూ గాయపడలేదు. రెండువర్గాలవారు గొడవ్వు, పరిలు, ఇతర మారణాయుధాలుధరించి కొట్లాటకు తలపడినట్లు తెలుస్తున్నది

సీ తెలుసుకున్న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్ని హెచ్చరికలు చేసినా జనం చెదరకపోవడంవల్ల పోలీసులు మొదట లాఠీచార్జ్ చేసారు.

జనం రెచ్చిపోయి పోలీసులపైకి రువ్వారు సబ్ ఇన్‌స్పెక్టర్‌కు తలపై గాయం తగిలింది. పరిస్థితి చేజారిపోతున్నదనుకుని పోలీసులు కాల్పులు జరిపారు.

పుత కలహాలు రెచ్చగొట్టేవారిపై కఠిన చర్యలు

స్థానిక నాయకులు అధికారులకు నచ్చచెప్పడానికై వివిధ రాష్ట్రాలలో చవాన్ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 17 పి.టి.ఐ

ఇక ముందు ఏ ప్రాంతంలోనైనా మతకలహాలు చెలరేగిన పక్షంలో కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం తీసుకున్నారు. అధికారులకు నచ్చచెప్పే ఉద్దేశ్యంతో హోమ్ మంత్రి శ్రీ వై.బి.చవాన్ వివిధ రాష్ట్రాలలోను పర్యటిస్తున్నారు

దేశంలో మతం పేరిట చెలరేగుతున్న హింసా చర్యలను కఠినంగా అణచివేయడానికి కేంద్రప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యతనిస్తున్నదో వివరించడానికే చవాన్ యీ పర్యటన జరుపుతున్నారు.

ఈ పర్యటన తొలి దశలో శ్రీ చవాన్ భోపాల్, పాట్నా, బొంబాయి లన్నీ సందర్శిస్తారు

వివిధ రాష్ట్రాల రాజధానులలోను శ్రీ చవాన్ స్థానిక నాయకులు, అధికారులు పత్రికల సంపాదకులు, ప్రతినిధులతో మత సామ్యతా పరిరక్షణా విశ్వాసతనగూర్చి శ్రీ చవాన్ చర్చలు జరుపుతారు.

చవాన్ ప్యాటన కార్యక్రమాన్ని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చించి నిర్ణయిస్తున్నారు

జూన్-22 23 తేదీలలో భోపాల్, 26 27 తేదీలలో పాట్నా జూలై 12 తేదీలలో బొంబాయి, 8,9 తేదీలలో లక్నో లలో శ్రీ చవాన్ చర్చలు జరుపుతారు మతకలహాలను రెచ్చగొట్టే మతోన్మాదులను కఠినంగా శిక్షించకుండా వదిలరాదని, ఆర్. ఎస్. ఎస్. జమాతే ఇస్లామి వంటి మత సంస్థల కార్యకలాపాలను అదుపులో పెట్టాలని కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ కృతనిశ్చయంతో ఉన్నది దీనిని ఏ పద్ధతులో అమలు చేయాలో అనే వివరాలను మాత్రమే ఇప్పుడు పరిశీలిస్తున్నారు

యు. పి. విధాన సభలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

లక్నో, జూన్ 17 యు ఎస్ ఐ

ఉత్తరప్రదేశ్ విధానసభలో వ్యవసాయ సహకార బ్యాంకుల లక్షాట్ పద్దులను ఆ శాఖల మంత్రి శివరాజ్ సింగ్ ప్రతిపాదించబడుతుండగా పి.ఎస్.పి ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘ సభ్యులు నేడు వాకౌట్ చేశారు

మంత్రి శివరాజ్ సింగ్ తమ శాఖల పద్దులను ప్రతిపాదించడానికి లేవగానే పి.ఎస్.పి సభ్యుడు రామ్‌సింగ్ లేవ ఉత్తరప్రదేశ్‌లోని 22 వెనుకబడిన జిల్లాలు అభివృద్ధి నిమిత్తం కేంద్రప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు జిల్లాలకే పంచిపెడుతున్నదని ఆక్షేపణ తెలిపారు. ఈ రాష్ట్రాలు జిల్లాలలో బాదేశ్ వ్యవసాయ మంత్రి జిల్లా అభివృద్ధి విదేశాంగ మంత్రి దిగ్విజయ్ సింగ్ నియోజకవర్గం, అని రాయ్‌బరేలి, ప్రధాని ఇందిరాగాంధీ నియోజకవర్గ మని శ్రీ రామ్‌సింగ్ అన్నారు.

వార్తాలో రాష్ట్రపతి చర్చలు

వార్సా, జూన్ 17 యు. ఎస్. ఐ)

అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి బలప్రయోగం చేయడాన్ని భారతదేశం వ్యతిరేకిస్తున్నదని రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి నేడిక్కడ పోలండ్ అధ్యక్షుడు మాన్సర్ జెడ్ పిచ్ పిస్కర్‌తో రాష్ట్రపతి శ్రీ గిరి నేడు పంచ నిముషాల పాటు చర్చలు జరిపారు.

దుర్భర్మణ జనిత దేశాలపై ఆధ్యాపేక్షుండా వారిని కేయరాదని కూడా శ్రీ గిరి అన్నారు

ప్రజాస్వామ్యం, సోషలిజమ్ లక్ష్యసాధనకు అధికాభివృద్ధి దేశాలలో ఉత్పాదక శక్తి పెరుగుదల, సామాజిక ఆర్థిక రంగాలలో దేశ ప్రజలందరికీ సమాన న్యాయం చేకూర్చడం భారత ప్రభుత్వ లక్ష్యాలని శ్రీ గిరి అన్నారు.

నియంత్రణపై ఇండియా వైఖరిని గూర్చి శ్రీ గిరి వివరించారు.

కోయంబతూరులో 300 రైతుల అరెస్టు

కోయంబత్తూరు, జూన్ 17 యు ఎస్ ఐ)

వ్యవసాయానికి ఇచ్చే విద్యుచ్ఛక్తి రేటు ఎకరానికి ఉండాలని కోరుతూ ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ చేస్తున్న మూడు వందల వ్యవసాయదారులను పోలీసులు ఇక్కడ అరెస్టు చేశారు.

పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నవారిలో మాజీ మంత్రి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఎస్. ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం ఉన్నారు

రామళకోట వద్ద వజ్రాల అన్వేషణ

పని చురుకుగా సాగుతున్నట్టు గనులశాఖ డైరెక్టరు వెలడి

హైదరాబాద్ జూన్ 17 (ఎ.ఎన్.ఎస్)

కర్నూలు జిల్లాలోని రామళ్ళకోట వద్ద వజ్రాలకోసం చురుగ్గా అన్వేషణ సాగుతున్నదని గనులు భూగర్భ వనరుల శాఖ డైరెక్టరు శ్రీ ఎం. ఎస్. దీక్షితులు పత్రికలకు చెప్పారు

వజ్రాల అన్వేషణ కోసం ఇతర ప్రాంతాల నుండి ఇంకా కొన్ని పరికరాలు తెప్పిస్తున్నట్లు ఆయన తెలిపారు

ఇటీవల హైదరాబాద్‌లో జరిపిన వజ్రాలు రామళ్ళకోట, వజ్రకరూరులో లభించినవని, అగ్నిగుండాల సీసంగని పనికి ప్రాజెక్టుగా పరిణమించిందని పని సమర్థంగా సాగుతున్నదని, ఎనుములు, పొడరుగనియారు కేయంగాలలో ఉపయోగించే స్థితిలో కోసం మహబూబ్‌నగర్‌లో ప్రాథమిక పనులు ప్రారంభించామని అన్నారు. పని విలో పని సమర్థంగా సాగుతుందని ఆయన తెలియజేశారు నిజాలపట్నం, కర్నూలు, కడప ప్రాంతాలలో పరిశీలించి అన్వేషణ కార్యక్రమం సాగుతున్నదని కూడా ఆయన తెలిపారు.

గుంటూరు పరిసరాలలో మేంగనీసు కోసం కూడా అన్వేషణ కార్యక్రమం చురుగ్గా సాగుతున్నట్టు ఆయన తెలిపారు.

విజయ, గుంటూరు జిల్లాలలో కొన్ని జిల్లాలలో సున్నం రాయికోసం డిపోలు ఏర్పాటుచేస్తున్నట్టు కోసం పృథ్వీ, ఖమ్మం జిల్లాలలో ఇదే పథకం క్రింద త్రవ్వకం పని ప్రారంభించాలనని శ్రీ దీక్షితులు చెప్పారు.

తిరిగి ఏనాడో ప్రాణం రావచ్చునని శవాలను భద్రపరచే సమాజాలు

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎస్.ఐ)

మరణించిన వారు తిరిగి ఏనాటికైనా బ్రతికివచ్చు నని విశ్వసించే "క్రయోనిక్" అనే సమాజాలవారు మృతి దేహాలను మంచుతో భద్రపరుస్తున్నారు

"క్రయోనిక్" సమాజాలు అమెరికాలో విస్తారంగా ఉన్నాయి. "ఛాంపియన్ అనే మాట అవసరం" అన్నది "క్రయోనిక్" సమాజపు కీ.

డెట్రాయిట్‌లోని మృతి దేహాలను సైయిన్ లెస్ సీల్ పేటికలలో ఉంచి మంచు దుంతలలో భద్రపరుస్తున్నారు.

మరణించినవారిని ఈ సమాజాల వారు మృతులుగా పరిగణించారు. "క్రయోనిక్" దృష్టిలో మృతులు లేరు. వారు మూగులుమాత్రమే.

బ్యాంకులకు త్వరలో కొత్త కస్టోడియన్లు

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎస్ ఐ

జాతీయంచేసిన 14 బ్యాంకులకు కస్టోడియన్లనూ, నిర్వాహక బోర్డులనూ నియమిస్తూ త్వరలోనే ప్రకటన జరుగనున్నది.

కస్టోడియన్లు ఉండవలసిన వారి పేర్లు జాబితా సిద్ధంగా ఉన్నదని, ఆర్థికశాఖ మంత్రిత్వ శాఖ్యతిలనుకూడా సహనున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ జాబితాను ఆమోదించడమే తరువాయి అని తెలుస్తున్నది.

ప్రస్తుత కస్టోడియన్లలో కొందరిని తొలగించి కొత్తవారిని నియమించడం జరుగుతున్నదని తెలుస్తున్నది.

జైలులో రొడీషియా నాయకుని హత్య

లుసాకా, జూన్ 17 (రాయిటర్)

రొడీషియా ఆఫ్రికా జాతీయోద్యమ ఉపాధ్యక్షుడు కిటియోబాలు తిరిగిరాని శాశ్వతపై జైలులో శ్వేతజాతి ప్రభుత్వంవారు చిత్రహింసలకు గురిచేయగా ఆయన మొన్నమరణించినట్లు ఉద్యోగ ప్రతినిధులు వెలడించారు.

తిరిగిరాని వయస్సు 52 సంవత్సరాలు 1964 నుండి ఆయన జైలులో ఉన్నారు.

పంచాంగం

గురువారం, జూన్ 18

స్వస్తిశ్రీ చాంద్రమాన సాధారణనామ సంవత్సరే జ్యేష్ఠ శుక్ల చతుర్దశి రాత్రి సం॥ 8-35 నిల పరకు, తదుపరి పూర్ణిమ. అనూరాధ మధ్యాహ్నం సం. 12-26 నిల పరకు తదుపరి రాత్రి జ్యేష్ఠ. వర్జ్యం పాయంత్రం సం 5-38 నిల నుండి సం. 7-17 నిల పరకు.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకార్యములకూ, క్షౌరానికి మంచిది. మధ్యాహ్నము వ్యవసాయపరమైన పనులకూ, గృహనిర్మాణ సంబంధ విషయములకూ, గృహప్రవేశానికి మంచిది. సాయంకాలము వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకార్యములకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార సంబంధ - నిండి బంగారములు సేకరణలు. స్థిర ధన హెచ్చునూ నెలు, మా నెగింపులు, ప్రతి, జనపదాలు, యుద్ధాతిథులు గా మారుతు

ఆంధ్ర భూమి

గురువారం, 18 జూన్ 1970

ఆశయము: సమావేశము: ఆవేశము

అధికార కాంగ్రెస్ ఏ.ఐ.సి.సి సభ్యులు, అధినాయకులు గడచిన శనివారం, ఆది సోమవారాలు ఢిల్లీలో సమావేశమయారు; తమ ఆశయాలనూ, ధ్యేయాలనూ చర్చించారు;. వాటిని గంభీరంగా ప్రకటించారు;- పదరు ధ్యేయాలూ ఒక్కటే అభ్యుదయానికి రాచబాటలు అన్నారు;- నాయకులు తమ ప్రసంగాలలో ఆవేశాన్ని రంగరించారు; కొంతవరకు సమావేశంలో ప్రకటించిన అభ్యుదయ పాలసీలు జోరుగా, కాలహరణం లేకండా సాహసంతో, అమలు జరగడం లేదనీ నాయకులు సమధికోత్సాహంతో ముందుకు పోగడంలేదనీ, "యువ తురుష్కులు" మాటుగా విమర్శించడానికి ప్రయత్నించారు.

యువతురుష్కులను అగ్రనాయకులు మందలించారు;- మోహనధారియావంటి ప్రగతివాదులను నిరాశ, భంగపాటు - రెండూ కలిగాయి; కాంగ్రెస్ విభజనకు పూర్వం యువతురుష్కులను కీర్తిమతి ఇందిరాగాంధీ పక్షంనుండి నిండు సహకారం లభించేది;- "సిండికేట్" నాయకుల "బెడద" ఎన్నంతవరకూ యువతురుష్కుల సహకారం అవసరం;- "సిండికేట్" బెడదతోపాటు యువతురుష్కుల అవసరమూ తీరిపోయింది;- వారిని అదుపులో ఉంచవలసిన అవసరం ఏర్పడింది;- ఇవాళ "యువతురుష్కులు". నిర్వహాయులు;- చీలికకు పూర్వంకూడా అంతే;- ఒకటేతేడా;- ముఠాతగాయిదాలలో ఒక ముఠావారు ఉపయోగపడేవారు;- నేడు అదే గుడారంలో ఉన్నారు;- రెండు పక్షాలుగా కాంగ్రెస్ చీలిపోయిన తరువాత, వారి భూమిక ఏమిటి?. సిండికేట్‌లో చేరలేరు;- అధికార కాంగ్రెస్ నాయకులను పరించే విధానాలను మార్చగలిగే రాజకీయ బలంలేదు;- నిరాశ ఒక్కటే వారికి లభించిన పారితోషికము.

గురించి ఇంత వివరణ అవసరమని ఎవరూ భావించరాదు;- అధికారకాంగ్రెస్ నాయకులు అనుసరించే పదవీరాజకీయాల వ్యూహ, స్వభావాలకు "యువతురుష్కుల" నిరాశ, చక్కని ఛాయాచిత్రం వంటిది.

మూడు రోజుల సమావేశంనుండి ఆవిర్భవించిన మూతనాంగా లేమిటి?- జాతికి స్ఫూర్తినిచ్చే వెలుగురేకలవా యా?

— ఎవరికి వారు నిర్ణయించుకోవాలి;- శాస్త్రీయ, విపాక్షిక,- ప్రమాణాలకూ, పరిశీలనకూ, ఆదరణలేని నేటి అయోమయ వంధ్యావనమయంలో, ఆవేశానికున్న ప్రాముఖ్యం అలోచనకులేదు;- నేటి ప్రగతివాదులు గతచరిత్రనుకూడా మార్చివేసి తమ భావాలకు [తమ స్వప్రయోజనాల కోసం] అనుగుణంగా చారిత్రక సత్యాలను కదిపి, కుదిపి, ఉతికి, ఝాడించి, నేటి రాజకీయ పరిణామాన్ని సమర్థించే రీతిలో తిరగవ్రాయాలని సంకల్పించారు;. అటువంటివింత మేధావులు, సమకాలీన సంఘటనలకు వక్రభాష్యాలు చెప్పే పదవకాశాన్ని వదలుకుంటారా?

— ఐనా,- దేశజనావళి అందరూ ఇంగితజ్ఞాన హీనులుకారు;- భ్రాంతి కలకాలంఉండదు;- అందరినీ భ్రమింపచేయడం అసంభవం;- అందువలన, ఢిల్లీ సమావేశంలో అధినాయకుల ప్రబోధాలనూ, ఆశయాల ప్రకటనలనూ, యిటు జాతీయ జీవనవిధ్వాన్నీ, తీసుకుని, రెండు మూడు అంశాలను పేర్కొంటే చాలును.

(1) మూడురోజుల సమావేశంలో ఒకటిన్నర రోజులు మతకలహాలనూ, మత దురహంకారాన్నీ, మతతత్వాన్నీ, నిర్మూలించి తీరాలనే భీష్మసంకల్ప ప్రకటనకు వినియోగించారు;- మతం పేరిట జరిగే హత్యాకాండనూ, ఉద్విగ్న హింసోన్మాదాన్ని- అందరూ ప్రతిఘటించాలి; కిరాతక చర్యలను నివారించాలి;- భిన్నాభిప్రాయాన్ని ప్రకటించే మతి విహీనుడు ఎవడూ లేడు

కాని, అగ్రనాయకులే అంత ఉద్రేకం తెచ్చుకుని, సజలనయనాలతో, వయోగరా జలపాతంవలె భోరున ఉపన్యసించి కొందరిమీద బండరాయిని, కొందరిమీద గులకరాయిని విసిరితే, వాతావరణంమరింత కలవితమవుతుందిగానివిసమరభావదోహదానికి తోడ్పడదు;- బాధ్యతాయుత నాయకులు, సమన్వయ అంతరాన్ని రాపాడించరాదు;. ఒక మతం వారిని మతపరా దూషించి, ఒక నౌక సంసర్గకార్యకలాపాలను "లీల్చి చెండాడి,"- వారు ఫ్యూసిస్టులు, హిట్లర్ అనుయాయుల వంటి వారు,- అన్నారు ప్రధాని;- పండితనెహ్రూ కూడా అటువంటి మాటలను వినియోగించలేదు;- విద్వేషాలను శాంతింప చేయడానికి తోడ్పడే భాష కాదది

(2) "అటు సంఘ వ్యతిరేకులయిన అభ్యుదయ వ్యతిరేకులూ, యిటు కమ్యూనిస్టు తీవ్రవాద బాహాటికులూ, దేశానికి ప్రమాదంతెచ్చి పెడుతున్నారు"- అన్నారు ప్రధాని. "రియాక్షనరీలు" అనగా పోషలిజమ్ వ్యతిరేకులు;- ఇంకా వివరంగా చెప్పాలంటే ధనికస్వాములు;- పోషలిజాన్ని విరోధించే బలం ఇవాళ వారికిలేదు; కొంతవరకూ ప్రతిఘటించగలరు;- కాని, చివరకు ఓటమి తప్పదనే తిరుణంలో- పాలకులను ప్రవర్తించేసుకుంటారు;- 1956లో, ఎటువంటి అర్భాటమూ లేకండా, పండిత నెహ్రూ జీవితభీమా కంపెనీలను జాతీయం చేశారు;- కంపెనీల యజమానులు మారు మాటాడలేదు. వరేవన్నారు;- ప్రధాని శ్రీమతి గాంధీ కేవలం 14 బ్యాంకులను జాతీయంచేసి, అమెరికన్, ఫ్రెంచి, రష్యన్ పత్రికలను మించిన విపవాన్ని పొందించినట్లు మాటాల తరంది ప్రచారం చేశారు;- దేనికి? పండితనెహ్రూ విదేశాల భీమాకంపెనీలనుమినహాయించలేదు; శ్రీమతి గాంధీ విదేశాల బ్యాంకుల జోలికిపోలేదు;- వ్యాఖ్య అనవసరం.

ఒక్క కలంపోటుతో మాజీమహారాజులు భరణాలను తుడిచివేయవచ్చును; మహారాజులు ప్రతిఘటించలేరు;- ఐ.సి.ఎస్ ఆఫీసరులు అసలే మాటాడలేరు; పోషలిజాన్ని వ్యతిరేకించే వారు నిజానికి లేనే లేరు;- తీవ్ర సంస్కరణలను అమలుచేసే సంకల్పంలేని పాలకులు ఎవరో అభ్యుదయ నిరోధకులు ఉన్నారని జనావళిని హెచ్చరించడం దేనికి? ఎవరున్నా, లేకపోయినా సామ్యవాద పాలకులున్నారుగదా? ముందడుగువేసే సంకల్పం లేదుగనుక, ఆ రహస్యం జనానికి తెలియకూడదుగనుక, అభ్యుదయవిరోధకులు కుట్రలు పన్నుతున్నారని గంభీరంగా ప్రవంగించి, ప్రజలలో ద్వేషభావాన్ని పెంచుతున్నారు;- కుట్రలను భగ్నంచేసే బలం పాలకులకు ఉంది

(3) వామపక్ష బాహాటికుల గురించి ప్రధానీ హోమ్‌మంత్రి శ్రీ చవాన్‌గారూ, ప్రతి తక్కువచేసి మాటాడారు;- వక్రలైటుల దారుణ హింసాకాండ గురించి సమగ్రచర్చ జరగాలని పశ్చిమ బెంగాల్ నాయకులు ఎంత ప్రాధేయపడినా ఫలితం లేకపోయింది;. బెంగాల్ కాంగ్రెస్‌నాయకులు వక్రలైటుల కార్యకలాపాలను గర్హించి తయారుచేసిన పత్రాన్ని ఏ.ఐ.సి.సి సభ్యులకు పంచడానికి కూడా అనుమతి లభించలేదు;- శ్రీ సుబ్రహ్మణ్యంగారు వక్రలైటు ఉద్యమానికి మూలకారణం భూస్వామ్యసంస్కరణలు అమలు జరగకపోవడం అన్నారు; నిరుద్యోగం మరొక కారణమన్నారు; బెంగాల్ కాంగ్రెస్‌నాయకులు వేసిన తిరుగుప్రశ్న గమనించదగినది;- — "మావో- పే టుంగ్ మా ప్రెసిడెంటు అని వక్రలైటులు బాహాటంగా ప్రకటించడానికి నిరుద్యోగసమస్య కారణమవడం హాస్యాస్పదం."

ఆర్థిక సంస్కరణలను అభిలషించే వారు ఈనాన్యమండలంలో అరాచకాన్ని, బెంగాల్ భవితవ్యాన్ని, తలచుకుని ఆందోళనచెందే వారు,. అందరూ నిరాశ చెందినా ఢిల్లీ సమావేశం పదవీ రాజకీయాల వ్యామోహాన్ని చక్కగా అవిష్కరించింది.

రాజారామ్ ఖండన

(1వ పేజీ తరువాయి)

కాదని శ్రీరాజారామ్ అన్నారు

ముఖ్యమంత్రి ప్రతిపాదించిన కొత్త సిద్ధాంతాన్నిబట్టి చూచినా కాంగ్రెస్ అభ్యర్థికి ఆనియోజకవర్గంలోని 11 శాతం ఆధ్రుల ఓటులు కలుపుకొని మొత్తం ఓటులో ఎడింట ఒక వంతు మాత్రమే వచ్చాయని అయ్యా అభిప్రాయ పడినారు.

ఇంతేకాకు మరదేశంలోజరిగిన అన్ని ఎన్నికలలో కూడ మొత్తం ఓటులో మూడింట ఒక వంతు ఎక్కువ పోల్ కాలేదని వారిలో కాంగ్రెస్‌కు 50 నుండి 35 శాతానికన్న ఎక్కువ ఓటు రాలేదని అని మొత్తం ఓట్లలో తొమ్మిదిమంది ఒక వంతు మాత్రమే ఉన్నారని ఇప్పుడు కాంగ్రెస్ రెండుగా చీలిన తర్వాత ఆ సంఖ్య సగానికి పడిపోతుందని శ్రీ జి రాజారాం సూచించారు

హార్బర్ మెంటు పశ్చాదు డాక్టర్ జి ఎస్. మెల్లోటె శ్రీ రాజారామ్‌కు హృదయపూర్వకమైన అభినందనలు తెలిపారు. అయిన విజయానికి కారకులైన కార్యకర్తలను ప్రశంసించారు ప్రత్యేక తెలంగాణను సాధించేవరకు ప్రజాసమితి పక్షాలు కార్యకర్తలు అవిశ్రాంతంగా కృషి చేయాలని కోరారు

హార్బర్ మెంటు పశ్చాదు కార్మికశాఖ మంత్రి శ్రీ జి వెంకటస్వామి ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనను విమర్శించారు అధికార కాంగ్రెస్ అభ్యర్థి ఓటమిని పల్లెమోదిని చిత్రించడానికై ఆవిధంగా ముఖ్యమంత్రి ప్రకటించి తప్పుతోవ అన్యాయం చేసుకున్నారని శ్రీ వెంకటస్వామి అన్నారు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మిత్రి అధ్యక్షులు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి కైరతాబాద్ ఉపఎన్నికపై చేసిన వ్యాఖ్య ఆయన వాస్తవికతనుకు రుంతడానికి ఇంకా సిద్ధంగా లేదని స్పష్టమవుతున్నదని అన్నారు ఈ ఉపఎన్నిక ద్వారా తెలంగాణ ప్రజలు తమ ప్రత్యేక రాష్ట్ర వాంఛను మరోసారి స్పష్టంగా విరుపుకున్నారు వ్యక్తం చేశారని ముఖ్యమంత్రితమ అధికారపు మదంతో "ప్పుడు విధానాలను అనుసరించినా ఉంటే తెలంగాణ ప్రజలకే కాకుండా జాతికి నష్టం కలించిన వారినవుతానని శ్రీ లక్ష్మణ్ బాపూజీ అభిప్రాయ పడినారు

శ్రీమతి శాంతాబాయి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యను విమర్శించారు. కైరతాబాద్ ఉపఎన్నికకు పల్లెకు ఉపఎన్నికకు పోలిక లేదని పల్లెకు నుండి ఎన్నికయిన కాసు బ్రహ్మానందరెడ్డి గారి నామినేషన్ పత్రమైక్క సంఖ్యం లేక పరిత్యజ్యే రాష్ట్రం సమస్యపెట్టగా పోటీ చేయవద్దని అమె సలహా చేశారు

విద్యార్థి నాయకుడు శ్రీ సి. జెనూరి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యను విమర్శించారు ఈ ఎన్నిక పలితాలన్ని తెలంగాణ ప్రజాభిప్రాయంగా తీసుకోవాలని కోరారు.

వియత్నామ్ యుద్ధ వ్యాప్తిదృష్ట్యా పొరుగు దేశాల భద్రతకై చర్యలు

ఆసియా పసిఫిక్ రాజ్యాల కౌన్సిల్ సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎన్.ఐ)

మాతృదేశాలు ఎలత్రిప్పి పరిస్థితులలో ఆసియా పసిఫిక్ కౌన్సిల్ రాజ్యాల సమావేశం జరుగుతున్నదని విదేశీయ మంత్రి కాసూరు పి రోములు అన్నారు. అయితే ఎటి అవాంతరాన్నైన ఎదుర్కోడానికి ప్రతి రాజ్యం సార్వభౌమత్వం కలిగి ఉన్నదని అయన అన్నారు

కౌన్సిల్ సభ్యత్వం కలిగి ఉన్న తొమ్మిది రాజ్యాలు ఆరు రంగంలో సమన్వయం సాధించవలసినకోరికతో విదేశాలలో నెలకొల్పిన సంపూర్ణ పరామర్శలను దాటి ఇంకా వ్యవహరించవలసిందేనని అయన అభిప్రాయపడ్డారు

కౌన్సిల్ సభ్య రాజ్యాలు ఆసియా తెలంగాణ ఉపఖండ నిష్పక్షత కోరుతూ మలేషియా ఫిలిప్పీన్స్, థాయిలాండ్ దక్షిణ వియత్నామ్, మ్యాన్మార్, ఈ దేశాల నిష్పక్షతను రాజకీయ సమస్యలకు సంబంధించిన వ్యవహారాలు ఆసియా పసిఫిక్ కౌన్సిల్ మంత్రులస్థాయి సమావేశాలలో చర్చించాలని అయన అన్నారు

మాన్‌లీలాండ్ ప్రధాని పశ్చిమ రాజ్యాల మధ్య పరస్పర సహకారం ఆవశ్యకతను గుర్తించి చెప్పారు

ఇండోనేషియా జకార్తాలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు సుహార్తో పశ్చిమ రాజ్యాలకు ఆదరణ ఇవ్వడం అది కేవలం ప్రాంతి సాయిని తరిగిన సమావేశమని అయన అన్నారు

బెంగాల్‌లో ప్రశాంతి ఏర్పడిన తరాత ఎన్నికలు

శ్రీఅజయ్ ముఖర్జీ అభిప్రాయం

కలకత్తా జూన్ 17 (యు.ఎన్ ఐ)

పశ్చిమ బెంగాల్‌లో ప్రశాంతి నెలకొన్న తర్వాత రాష్ట్రపతి పాలన ఎత్తివేయడానికి ఎన్నికలను జరుపవచ్చని బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారు

శాసనసభకు మార్కిస్టులతో కలిసి ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని సమ్యూనిస్టు మార్కిస్టులతో కూడుకొన్న ఐక్య సంఘటనలో కాని ప్రభుత్వంలో కాని తమ పక్షం చేరబోదని శ్రీ అజయ్ ముఖర్జీ స్పష్టం చేశారు

శ్రీ అజయ్ ముఖర్జీ బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షులు

కరీంనగర్ జిల్లాలో "బొంతపురుగు" వల పెరుకు నష్టం

హైదరాబాద్ జూన్ 17

కరీంనగర్ జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా "బొంతపురుగు" (ఎర్ర పురుగు) వల్ల పత్తి పంట, జొన్న మొక్క జొన్న పంటకు నష్టం కలుగుతున్నదని ఎడాదికూడా యీజిల్లాలో పరిశీలించిన తర్వాత మట్టిగూళ్ళలోనికి చేరుతాయి మరుసటి సంవత్సరం రాలుకూడా దాని అభివృద్ధికి ఉపయోగపడతాయి వర్షాలు ప్రారంభమైనవెంటనే రెక్కలపై పలు మరలు లేచి కొదిగా తెలుపుగా వుండే చిన్నపురుగులు బయటకు వస్తాయి అవి వారంరోజులలో పురుగులుగా మారి పెడతాయి ఈ గుడ్డలనుంచి, కరీంనగర్ నాగలిగడ్డ గోదుమరంగు గొంగలిపురుగులు పుట్టి పైమీద జీరాయి పరిలేపనిచేయడం రోజులతర్వాత యీ పురుగులనిగా ఎరని వంటులు మొలుసాయి ఈ పురుగులు ఒక చేనునుంచి మరొక చేనుకు వెళ్ళి పైన్లకు నష్టం లగిసాయి పురుగుల సంఖ్యనుబట్టి ఎకరానికి పురుగుమందుకొక కిట్టంటాలు మొదలు రెండు కిట్టంటాలు వరకు ఖర్చు అవుతుంది.

ఈ గొంగలిపురుగుని ప్రారంభ దశలలో, కరీంనగర్ వెటర్నరీ కాలేజి తిరుణంలో - అంటే వైశాఖం 10 రోజులు మొదలు 15 రోజులవరకు అనగా అడుగు భాగంలో పురుగు కనిపించిన దశలలో దీనివ్యాప్తిని అరికట్టవచ్చు 10 శాతం సలడంద్వారా సులభంగా అరికట్టవచ్చు గొంగలిపురుగు దట్టమైన వెంటుకలతో బాగా ఎదిగినప్పుడు పరాదిక్రాన్, ఎండిన్, డి డి టి, డిమెథోయేట్, మోనోక్రోటోఫాస్ వంటి క్రిమిసంహారక పదార్థాలద్వారా దీనిని నిర్మూలించవచ్చు

కరీంనగర్ జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి సుబ్రహ్మణ్యన్ ఒక పత్రికా ప్రకటనలో, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను స్థానిక వ్యవసాయ శాఖాధికారులనుండి తెలుసుకొని పలసిందిగా రైతులకు విజ్ఞప్తిచేశారు

కాంపాంగ్‌స్పూలో దోపిడీ

సైగాన్: బటేవియా పోరాటం సాగిన కాంపాంగ్‌స్పూ పట్టణం నిన్న తిరిగి దక్షిణవియత్నామ్ కాంబోడియా ప్రభుత్వ దళాల వశమైనది

కాంబోడియా రాజధానినగరం పెనికు 25 మైళ్ళ దూరంగానున్న ఆ పట్టణంలో ప్రభుత్వ సేనలు ప్రవేశించి దుకాణాలనూ ఇళ్ళనూ లూటీచేసారని పట్టణ ప్రజలు తెలిపారు.

దొరికినంతా ఆ సైనికులు దోచుకుపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాంపాంగ్‌స్పూ పట్టణం నిన్నమాట వాస్తవమేనని దక్షిణ వియత్నామ్ సైనికాధికారి కూడా అంగీకరించారు

రిటెంచ్ కానున్న కార్మికులకు ఉపాధి

శ్రీశైలం ప్రాజెక్టు వర్కర్లకు రాష్ట్ర కార్మికమంత్రి హామీ

హైదరాబాద్, జూన్ 17

రిటెంచ్ కానున్న కార్మికులకు ప్రత్యామ్నాయ పనులు కల్పించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నదని, వారి వ్యవసాయపరమైన కోర్కెల పరిష్కారానికి తగు మార్గాలు అనుసరిస్తున్నదని, రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి సంజీవరెడ్డి అన్నారు

శ్రీశైలం ప్రాజెక్టు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ కె ఎం ఖాన్, సంయుక్త కార్యదర్శి శ్రీ తిరుమలరావుతోకూడా కొన్ని ప్రతినిధివర్గం మొన్న తమను కలుసుకొన్న సందర్భంలో కార్మిక మంత్రి పై విధంగా అన్నారు

రిటెంచ్ కానున్న తర్వాత తమ కార్మికులను ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కోరుతూ పలు కార్మికసంఘాలు ఎం పి లకు, మంత్రులకు వినతిపత్రాలు సమర్పించినట్లు శ్రీ ఖాన్ తెలిపారు

కార్మికులపట్ల అధికారులు దురుసుగా వ్యవహరించారని ఇది పలుచోట్ల కొట్లాటలకు దారితీసి చివరకు పోలీసులు రంగప్రవేశం చేయవలసి వచ్చిందని అయన అన్నారు

మాన్‌లీలాండ్ ప్రధాని పశ్చిమ రాజ్యాల మధ్య పరస్పర సహకారం ఆవశ్యకతను గుర్తించి చెప్పారు

ఇండోనేషియా జకార్తాలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు సుహార్తో పశ్చిమ రాజ్యాలకు ఆదరణ ఇవ్వడం అది కేవలం ప్రాంతి సాయిని తగ్గిన సమావేశమని అయన అన్నారు

వేములవాడ సమితిలో బొంతపురుగుల బాధ

కరీంనగర్, జూన్ 17

వేములవాడ పంచాయితీ సమితికి చందిపేట మండలంలోని గ్రామంలో బొంతపురుగుపట్టి పంటలు దెబ్బతీయటం జరిగింది. గత సంవత్సరంలోకూడా ఇదేవిధంగా జరిగి రైతులకు అపారనష్టం కలిగింది. ఈసారి ఈ పురుగులబాధనుండి పంటలను కాపాడడానికి సస్యరక్షణలు తీసుకోవాలని వరికి యూత్ కిట్ అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మణ్, కార్యదర్శి శ్రీ పి. కోడయ్య ఒక సంయుక్త ప్రకటనలో వ్యవసాయ విస్తరణాధికారులకు విజ్ఞప్తిచేశారు.

కాంబోడియా విముక్తికి అవసరమైతే విదేశీ సహాయం

సిహనౌక్ ప్రకటన: కాంపాంగ్‌స్పూ పట్టణంలో ప్రభుత్వ సేనల దోపిడీ

హాంకాంగ్, జూన్ 17 (రాయిటర్)

కాంబోడియా విముక్తి సాధనకు అవసరమైతే విదేశీ సహాయం స్వీకరించే హక్కు తమకు ఉన్నదని ప్రిన్స్ సిహనౌక్ ప్రకటించారు

విదేశాలనుండి సైనిక సహాయం స్వీకరించే అవకాశం కూడా లేకపోలేదని ఆయన సూచనప్రాయంగా చెప్పారు.

ఈ తరుణంలో రాజధాని ప్నామ్‌పెన్‌లో ప్రభుత్వానికి మొత్తం ఆయన పేర్కొనగా అన్నారు

ప్రస్తుతం కాంబోడియా సాలబాధ కారులను హతమార్చేసుకున్నట్లుగా నాలో రక్షణకు థాయ్ సేనలను కూడా అమెరికా ఉపయోగిస్తున్నది. దానివల్ల లావోస్, వియత్నాంకు తిరిగి మిత్ర దేశాల ప్రజల సహాయాన్ని స్వీకరించే హక్కు తమకు లభించినదని ఆయన చెప్పారు.

ప్రస్తుత పరిస్థితులలోనూ ఆ తరువాతకూడా అమెరికా, దక్షిణ వియత్నామ్ థాయ్ కొరియన్ ఎయిత్వాల సేనలపై గెరిల్లాలు దాడులు జరిపి శత్రుసేనలకు పరాజయం కలిగిస్తాయని ఆయన అన్నారు

కాంబోడియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి సిద్ధమే అయితే విదేశాలనుండి లావోస్ సమస్యల నుండి దీనిని వేరుగా చూడరాదు మొత్తం ఇండోచైనా నుండి అమెరికా సేనల ఉపసంహరణ జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో శాంతి స్థాపనమని సిహనౌక్ అన్నారు

శ్రీలంక ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల సంస్కార కృషి

నెలఖరులో అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రతినిధివర్గం కొలంబో రాక

కొలంబో జూన్ 17 (యు.ఎన్ ఐ)

శ్రీలంక ఆర్థిక సమస్యలను గురించి చర్చించడానికి ఈ నెలఖరులో అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రత్యేక ప్రతినిధి వర్గం ఇక్కడికి వస్తున్నది

శ్రీలంక ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ అధికారవర్గాల సమాచారాన్ని అనుసరించి అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి తీసుకొనే రుణం పరిమితిని పెంచడం, శ్రీలంక ఎదుర్కొనే విదేశీ ద్రవ్యమారక ఇబ్బందుల నివారణకు కొత్త పథకాన్ని చేపట్టడం. విదేశీ మారక ద్రవ్యాన్ని పొందడానికి అర్హత పత్రాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి పొందడం అనే అంశాలను రానున్న ప్రతినిధి వర్గంలో ప్రధానంగా చర్చించడం జరుగుతుంది.

హిందీపరీక్షల ఫీజు చెల్లించే గడువు

హైదరాబాద్ జూన్ 17

రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికల నిమిత్తం దక్షిణభారత హిందీ ప్రచార సభ ఆంధ్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలకు, ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు స్వీకరించడానికి ఈ నెల 30వ తేదీ ఆఖరు గడువు దినంగా ప్రకటించినట్లు ప్రచారకర్త వారు ఒక ప్రకటనలో తెలిపారు

శ్రీలంక ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల సంస్కార కృషి

నెలఖరులో అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రతినిధివర్గం కొలంబో రాక

కొలంబో జూన్ 17 (యు.ఎన్ ఐ)

శ్రీలంక ఆర్థిక సమస్యలను గురించి చర్చించడానికి ఈ నెలఖరులో అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రత్యేక ప్రతినిధి వర్గం ఇక్కడికి వస్తున్నది

శ్రీలంక ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ అధికారవర్గాల సమాచారాన్ని అనుసరించి అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి తీసుకొనే రుణం పరిమితిని పెంచడం, శ్రీలంక ఎదుర్కొనే విదేశీ ద్రవ్యమారక ఇబ్బందుల నివారణకు కొత్త పథకాన్ని చేపట్టడం. విదేశీ మారక ద్రవ్యాన్ని పొందడానికి అర్హత పత్రాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి పొందడం అనే అంశాలను రానున్న ప్రతినిధి వర్గంలో ప్రధానంగా చర్చించడం జరుగుతుంది.

జనవాక్యం

ఆర్.టి.సి అధికారులకు విజ్ఞప్తి

ఆర్యా

హైదరాబాద్ మండి తుపాకిరి, యాదగిరిగుట్ట హనుమకొండ నిత్య బస్సులను నిలిపివేసి దాదాపు అజంతా లోకోను నడ్డనున్న రిక్వెస్టుపై వదనకమంగా అపడంలేదు ఇందువల్ల రాత్రి ప్రయాణం చేసేవారికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి ఈ విషయంలో ఆర్.టి.సి అధికారులు సంబంధిత కార్మికులు తీసుకుని ప్రయాణికులకు సౌకర్యాలు చేయాల్సిందిగా కోరుతున్నాను

కె. సి. మహేందర్

సికింద్రాబాద్

* * *

విద్యుచ్ఛక్తి రేటు పెంచవద్దని విజ్ఞప్తి

ఆర్యా,

గ్రామ సీమలను పవ్యత్యాలమలం చేయాలని, ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ వంటివన్న చేయడం పారంభం చేయాలని మన రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి ఎన్నో పథకాలను రూపొందించారు విద్యుచ్ఛక్తి, నీటిపారుదలసౌకర్యాలు పథకాల పాత్రలు చేస్తారు

గ్రామాలలోని వ్యవసాయ దారుల అవసరాలను తీర్చడానికి తాత్కాలిక ప్రాతిపదికపై విద్యుత్ సరఫరాలు చేసారు ఇటీవల నిర్ణయం తీసుకోవడం జరిగి నిబంధనలు అమలుపరిచారు ఆ సరఫరాలు పడిపోవడమో లేక సంగోపోవడమో జరుగుతుంది తద్వారా విద్యుదుత్పాదనకి లోటుయే ప్రమాదం ఉన్నది

పైగా విద్యుత్ ఏరియర్ రేటును 12 పైసల నుండి 18 పైసలకు పెంచాలని బోర్డు యోచిస్తున్నది. వ్యవసాయ దారుల కష్టసుఖాలను గుర్తించకుండా ఇలా రేటు పెంచడం న్యాయమేనా? వ్యవసాయ దారుల అవసరాలనిబట్టి ఇబ్బందులనిబట్టి అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారికి తగిన సలహాలు కలుగజేసే బదులు ఇలా రేట్లు పెంచడం సమంజసంగా లేదు

వ్యవసాయదారుల ఇబ్బందులనివారణకు అధికారులు పూనుకోవాలని విద్యుచ్ఛక్తి రేటు పెంచాల్సిన పరిస్థితులను నివారించుకోవాలని అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నాను

ఎం. పోతారెడ్డి

పట్నాచెరు

హుజూర్నగర్

* * *

పెద్దఉప్పలగామంలో మార్కెట్ సౌకర్యం

ఆర్యా

హైదరాబాద్ జిల్లా పెద్దఉప్పల్ గ్రామంలో నివసించే వారికి కూరగాయలు ఇతర చిల్లర సరుకుల మార్కెటు లేకపోవడం ఇబ్బందులుకలుగుతున్నాయి వారి కాయగూరలు ప్రాంతంకాని డంపుల ప్రజలు ఎక్కువ వ్యయంతో ఇక్కడ నివసిస్తున్నారు. ఇళ్ళదగ్గర తెచ్చి అమ్ముకునేవారికి గాయల వ్యాపారస్థుల వద్ద రక్షణలు లేకపోవడం వల్ల హైదరాబాద్ నికింద్ర భాగ్య వరాలకు వచ్చి కూరగాయలు కొనుక్కోవలసి వస్తున్నది గ్రామంలో కూరగాయలు ఇతర చిల్లర సరుకులు పరిమిత ధరలకు లభించేయే విధంగా ఒక మార్కెటు ఏర్పాటు చేసి పేద ప్రజలకు సదుపాయాలు కలించాలని ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

కె. రామస్వామి

పెద్దఉప్పల్

* * *

చెర్యూర్ పాఠశాల భవన దుస్థితి

ఆర్యా,

కల్వకుర్తి తాలూకా చెర్యూర్ గ్రామంలో చాలాకాలంగా ఏడు తరగతులుగల ప్రాథమికపాఠశాలను పాఠశాల భవనంలో ప్రైవేట్ వ్యక్తులు నడుపుతూ ఉన్నారు. వారు గ్రామ పంచాయతీ లక్షితం పంచాయతీ సమితి వారు పాఠశాలకై రెండు గదులు పెంకులప్పులో కట్టించారు. ఈ మధ్య కాలంలో గదులపైన్న పెంకులు శిథిలమై పోవడంవల్ల వర్షాకాలంలో విద్యార్థులకు ఆటంకాయం లు నున్నది ముగురు ఉపాధ్యాయులకు ఈ రెండు గదులలో పాఠశాల నిర్వహణ సాధ్యం కాకుండాలేదు ఈ రెండు గదులకు [illegible] రెండున్నర [illegible] గోడమాత్రం కట్టించి అంతటితో ఆపు చేసారు. కొందుకు దగలకు పెట్టుకుని పెంచి గోడనూత్రం కట్టించి పనిలో వేసినట్లయితే మరో గదిని నిర్మించి విద్యార్థులకు సహాయపడాలని విద్యార్థి కార్యులను మనవి చేస్తున్నాము

జి సుధాకర్ రెడ్డి

పి. లక్ష్మయ్య

తదితరులు

చెర్యూర్

* * *

బండ లింగాపురం రైతుల రుణబాధ

ఆర్యా,

కరీంనగర్ జిల్లా మెట్టుపల్లి తాలూకా బండ లింగాపురం గ్రామానికి రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ సరఫరా జరగడం చేసారు భూమి తీసుకుని బ్యాంకు నుండి రైతులు గ్రామాలు తీసుకొని నీటి పంపుసెట్లు వగైరాలను కొనుక్కున్నారు.

ట్రాన్స్ ఫార్మర్లు, వైరు లేదనే కారణంతో విద్యుచ్ఛ

కీవుట్ ఫైర్ స్టేషన్ కి మేనేజింగ్ డైరెక్టర్ ఎ. టిలాడో, జనరల్ సేల్స్ మేనేజర్ ఎ. వైజాన్‌కు ఈ నెల 14 వతేదీ బేంపేట విమానాశ్రయంలో వారి వస్తువులు స్వాధీనమిచ్చినప్పటి దృశ్యం.

చైనాతోసహా అగ్ర రాజ్యాల మధ్య చర్చలు అవసరం

ప్రపంచ శాంతి సాధనకు ఉథాంట్ సూచన

హేగ్, జూన్ 17 (రాయిటర్)

ప్రపంచంలో సంక్షుణ్ణతలను నివారించి, శాంతిని సాధించేందుకు చైనాతోసహా అగ్రరాజ్యాలన్నీ మధ్యస్థంగా ఏదో ఒక తటస్థ దేశంలో సమావేశమవుతూ ఉండాలని విశ్వరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ సూచించారు.

ఆయన పరిస్థితిపై విశ్వరాజ్య సమితి ఉపసంఘం ఏర్పాటుచేసిన పత్రికలోనిస్తూ ప్రపంచమంతా ఆసక్తి పైవిధంగా సూచించారు.

రెండు వారాలపాటుజరిగిన ఆ మహాసభలకు మొత్తం నలభై దేశాల నుండి 1200 మంది ప్రతినిధులు హాజరైనారు.

వెజానికి, సాంకేతిక రంగాలలో విజయాలు సాధిస్తున్నట్లుగానే వాయుకాలుష్యం, శాంతిలోపం కూడా క్షిప్రగతి విజయం సాధించడం అవసరమని ఉథాంట్ అన్నారు.

అణ్వస్త్రాలతో యావత్తు మానవ జాతినీ మరణ హోమానికి గురిచేయకుండా అగ్రరాజ్యాలలో ఏదో ఒక్కటైనా ప్రపంచంపై పెత్తనం చేయాలదాని ఆయన పత్రికలో పేర్కొన్నారు.

సంక్షుభిత పరిస్థితి దురభిమానంతో ప్రపంచం నేటికీ చీలిపోయే ఉన్నది. ఇతరులను అదుపులో ఉంచడానికి ప్రతి పంచత్రయం ఆయుధోత్పత్తిపై 20 కోట్ల డాలర్లు వెచ్చిస్తున్నారని ఆయన ఆవేదన ప్రకటించారు.

లాలాగూడాలో 18ఏళ్ళ బాలికపై అత్యాచారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, జూన్ 17

లాలాగూడా ప్రాంతంలో మొన్న ఉదయం గూండాలు ఒకఇంట్లో ప్రవేశించి 18 వసంతాల బాలికను ఎత్తుకెళ్ళి అత్యాచారం చేసిన సంఘటన తీవ్ర సంచలనం కలిగించింది.

అత్యాచారానికి గురైన బాలిక పాలిటెక్నిక్ విద్యార్థిని. ఆమె సోదరుడు దక్షిణ మధ్యరైల్వే ఉద్యోగి. గౌరవనీయులైన కుటుంబీకులు.

ఈ సంఘటనకు సంబంధించి ఆమె సోదరుని కథనం ఇలా వున్నది.

లాలాగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా వున్న రైల్వే క్వార్టర్లలో తన సోదరునితోబాటు ఆయువతి నివసిస్తూ వున్నది. ఇద్దరు గూండాలు క్వార్టర్లు తెలుసుకొని లోపలికి ప్రవేశించారు. డబ్బు నగలు ఏమివున్నా ఇవ్వమన్నారు. వలసంది గా ఇంట్లో ఉన్నవారిని బెదిరించారు. పైటలన్నీ తీసి చూపించి, తమవద్ద డబ్బుగానీ నగలు గానీ లేవని చెప్పగా వృద్ధులైన వారి తల్లిదండ్రులను వారు కొట్టారు. 70 ఏళ్ళ వృద్ధుడు తండ్రి స్పృహతప్పి పడిపోయారు. రైల్వే ఉద్యోగి సహాయం కోసం అరవడానికి ప్రయత్నించగా అందులోని ఒక గూండా కత్తిపీట చేతపుచ్చుకుని హత్య చేస్తానని బెదిరించాడు.

పక్కఇంట్లోఉన్న రైల్వే ఆఫీసు బాయ్ ఒకరు సహాయానికి రాగా గూండాలు అతనిపిగిరా అతనిఇంటివైపు కూడా దండెత్తగా ఇంట్లో ఉన్న వారిని కొట్టారు. ఈలోగా ఆ బాలిక ప్రాణం తప్పుకుని మరోగదిలో ఇంటిలోతలదాచుకున్నది.

ఈ ఇద్దరు గూండాలు నిరఇంటికి బయటనుండి గొళ్ళెంపెట్టి బాలిక తలదాచుకున్న ప్రక్క ఇంటిమీద పరుగుపడ్డారు. బాలిక తమ ప్రయత్నానికి పోతే వారినికూడా హింసించగలమని బెదిరించారు. గూండాలలో ఒకడు బాలికను ఎత్తుకొని మరోగదిలోకి తీసుకెళ్ళారు. ఇంటికి మూడునందల గజాల దూరంలోకి ఆమెను ఎత్తుకుని పోయి వారామె శీలాన్ని చెరచారు.

పోలీసులకు తెలిపినట్లయితే మొత్తం కుటుంబాన్ని అంతం చేస్తామని వారు ఆమెను బెదిరించి వదిలివేశారు.

లాలాగూడ పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి వారి ఇంటికి వచ్చి ఆయువతి సేట్ పేంటును స్వాధీనం చేసుకున్నారు. ఆమె సోదరుడుకూడా పోలీసులకు ఫిర్యాదు రాసిఇచ్చారు.

బాలికను ఉస్మానియా మెడికల్ కళాశాలకు తీసుకువెళ్ళి ఆక్కడ పరీక్ష చేశారు. నిందితులు పరారీలో ఉన్నారు.

ఈవిలేఖరికూడా ఆబాలికను ప్రత్యక్షంగా చూశారు. ఆమె భయంతో కంపించి పోతున్నది.

హాస్టల్‌లోని ఆంధ్ర విద్యార్థి ఆత్మహత్యపై దర్యాప్తునకు విజ్ఞప్తి

అనంతపురం, జూన్ 17 (పి.టి.ఐ)

ఈ నెల 14వ తేదీన మూస్కోలోని లుముంబా విశ్వవిద్యాలయంలో ఆత్మహత్య చేసుకున్న అనంతపురం విమాన గ్రామ పామలదొడ్డికి చెందిన ప్రస్తావ విద్యార్థి శ్రీ ఉత్తూరు సుబ్బారావు మృతదేహం బంధువులకు అప్పగించేలా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ పంచాయతీ ప్రభుత్వానికి తీర్మానం పంపింది.

ఈ విషయం అతడు ఇటీవల తన తండ్రికి వ్రాసిన ఉత్తరాలలో తెలిపాడు. వారి ఆరోపణలు లేఖలలో పేర్కొన్నారు.

తీవ్రమానసిక ఆత్మహత్య చాలా ఆశ్చర్యకరంగా ఉన్నదని, తన కుమారుని ఎవరైనా చంపివేసి ఉండవచ్చునని అతడి తండ్రి శ్రీ రామచంద్రరావు అన్నారు.

తన కుమారుడు పాలకుర్తి సంస్థానాధీశుల కుటుంబానికి చెందినవాడని సోవియట్ ప్రభుత్వానికి అతడి తండ్రి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఆయన తెలిపారు.

మాస్కోలో ఒక జర్నలిస్టుకు సంతాపం తెలిపినప్పుడు శ్రీ సుబ్బారావు అవసరమైతే తెలియజేసేందుకు పోలీసులు యత్నిస్తున్నారు.

బెంగాల్ సచివాలయం ఎదుట కేంద్రఉద్యోగుల నిరసన ప్రదర్శన

కలకత్తా, జూన్ 17 (యు.ఎన్.ఐ)

అధికారిక కాంగ్రెస్ విద్యార్థి శాఖ ఛాత్రపరిషత్ సభ్యులు తమ శిబిరంపై దాడి జరిపినందుకు రాజభవన్ వద్ద తమ సహచరులు కొందరిపై దాడి జరిపినందుకు నిరసనగా ఈ నెల 15 వ తేదీన కేంద్ర ప్రభుత్వోద్యోగులు మొన్న ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం ఎదుట ప్రదర్శన జరిపారు.

మార్క్సిస్టుల ఆధ్వర్యాన ఉన్న జూలై 12 బంద్ బ్యాండ్‌కు వారు చేతివాటం గల ఛాత్రపరిషత్ సభ్యులు తమ సహచరులపై దాడిచేసినపుడు పోలీసులు వారి పని పట్టనందున ప్రదర్శనలు అన్నారు.

భారత ముస్లింలపై అత్యాచారాలు జరుగుతున్నాయట

పాకిస్తాన్ ప్రచారం

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎన్.ఐ)

భారతదేశంలోని ముస్లింలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రపంచ దేశాలలో ప్రచారం చేసేందుకు కొన్ని పత్రికా వివరాలను పంపించటానికి పాకిస్తాన్ నిశ్చయించినట్టు పాకిస్తాన్ ప్రెస్ ప్రకటించింది.

ఈ పత్రికా వివరాలలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రపు ప్రభుత్వ అధికారులు పేర్కొనబడుతున్నారు.

ఇది మాసం క్రితం రాష్ట్రపతి పదవికి పోటీపడిన పాకిస్తాన్

Where there's good taste, you'll find

SOVEREIGN WHISKY

Manufactured by:
KHODAY INDUSTRIES PRIVATE LTD.
10, 1st Main Road, Gandhinagar, Bangalore-9.

KD-189

సోల్ డిస్ట్రిబ్యూటరు
మెసర్స్ వినాయక్ బీర్ అండ్ వైన్ స్టోర్స్
ఛాపల్ రోడ్. హైదరాబాద్ : 1.

మందుల ధరల ఉత్తర్వు సవరణ

న్యూఢిల్లీ, జూన్ 17 (యు ఎన్ ఐ)

మందుల ధరల నిర్ణయం ఉత్తర్వును కేంద్ర ప్రభుత్వం సవరించినట్టు గెజెట్ ప్రకటన నిన్న వెలువడింది.

ధరల నిర్ణయంలో ప్రత్యామ్నాయ పద్ధతిని అనుసరించే ఉత్పత్తి దారుల విషయంలో తొలుత నిర్ణయించిన పరిమితి కన్న మందులకు ఎక్కువ ధర నిర్ణయించడానికి ఈ సవరణ ద్వారా అనుమతి లభిస్తున్నది.

కొన్ని వారాల కితం అమలులోకి వచ్చిన మందుల ధరల నిర్ణయం ఉత్తర్వులో కొన్ని విబంధనల గురించి స్పష్టీకరించడానికి ఈ ఉత్తర్వు అమలులో మందుల ఉత్పత్తి దారులు ఎదుర్కొంటున్న చిక్కులను తొలగించడానికి గాను ఉత్తర్వును సవరించారు.

ప్రత్యామ్నాయ పద్ధతి క్రింద ధరను నిర్ణయించినట్లయితే అనుమతించబడ్డ పరిమితి కన్నా ఎక్కువ ధరను నిర్ణయించడానికి అనుమతించడమన్నది ముఖ్యమైన సవరణలలో ఒకటి.

మందుల ధర నిర్ణయించడంలో ఉత్పత్తిదారులకు కలిగించిన ప్రత్యామ్నాయ పద్ధతి క్రింద 15 శాతం లాభం అన్న పరిమితిగా నిర్ణయించి ఉన్నారు.

చిక్కగా ఉండేనీరు

మాస్కో, జూన్ 17 (ఎ ఎఫ్ పి)

సోవియట్ శాస్త్రజ్ఞులు ఒక కొత్త రకం నీటిని తయారు చేశారు.

ఈనీరు మామూలు నీటివలె కాకుండా చిక్కగా మారిపోతుంది. వేస్ లెలినవలె చిక్కగా ఉంటుంది 50 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఇంచుమించు జిగురులా మారిపోతుంది. ఈ నీటి పొందికలో 14 మామూలు నీటి పరమాణువులు 133 కాగా ఈ కొత్త నీటి పరమాణువులు 149.

బోరిస్ డెర్యాగిన్, నికోలాయ్ ఫెడియాయిన్ అనే ఇద్దరు శాస్త్రజ్ఞులు ఈ "కొత్త" నీటిని తయారు చేశారు.

చిక్కగా ఉంటుంది గనుక నీటిని "చిక్కటి నీరు" అని వ్యవహరిస్తున్నారు.

నీటిలోని ఉదజని, ఆమ్లజని అణువులు ఏ విధమైన స్వరూపంలో మార్పు తీసుకురాకుండానే ఈ కొత్త నీటిని తయారు చేశారు.

70 లేక 80 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఈనీరు ప్రత్యేకతను కోల్పోతుంది.

ఎన్నో సంవత్సరాలు కలిగిన కాగ్నాక్ సీసాలలో నీటి ఆవిరి ఒక్కసారి క్రమంలో నీరుగా మార్చివేస్తారా కొత్తనీటిని తయారు చేశారు.

సూపర్‌తో ఉథాంట్ చర్చలు

లండన్ జూన్ 17 (ఎ ఎఫ్ పి)

బ్యూగాజ్ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ మొన్న బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైకేల్ స్టార్టుతో ఇతర సీనియర్ అధికారులతో సమావేశమై పశ్చిమాసియా, ఇండోచైనా పరిస్థితిపై చర్చలు జరిపినట్టు బ్రిటిష్ విదేశాంగ శాఖ వర్గాలవల్ల తెలిసింది.

తెలుగు బోధనా భాషగాగల ప్రత్యేక పాఠశాలలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జూన్ 17

తెలుగు బోధనా భాషగాగల ప్రత్యేక పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించదలుచుకున్నదని ఈ సంబంధంగా ఒక పథకాన్ని గూడా సిద్ధం చేసిందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి వి నరసింహారావు ఇక్కడ విలేకరులతో గాంధీ జయంతి రోజున ఢిల్లీలోని డెల్హి పబ్లిక్ స్కూలులో జ్యోతిర్మయమంగా పాఠశాల భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు.

ఇంగ్లీషు బోధనా భాషగాగల పాఠశాలలపై ప్రజలు ఎక్కువ మోజుచూపుతుండటాన్ని ఆయన ప్రస్తావించగా ఇంగ్లీషు పాఠశాలలలో ప్రమాణాలలో బోధన జరుగుతుందని ప్రమాణీకరణ ఉంటుందని సంపన్న కుటుంబాలవారు తమ పిల్లలను పాఠశాలలకు పంపుతూ ఉండటాన్ని తెలుగు బోధనా భాషగాగల పాఠశాలలను కూడా అదే విధంగా సమర్థతతో నడుపాలని మంత్రి సలహా ఇచ్చారు.

ప్రభుత్వం తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టినందున అందరూ శైశవదశ నుండే తెలుగును ప్రముఖ్యతలో బోధించాలని ఆయన అన్నారు.

ఆకుల లచ్చయ్య కాల ధర్మం

సికింద్రాబాద్ జూన్ 17

పత్రికా రంగంలో జాతీయవాది స్వాతంత్ర్యోద్యమంలో సానిటరీ ముఖ్య పాత్రి వహించిన శ్రీ ఆకుల లచ్చయ్య గారు ఇటీవల స్వర్గస్థులైనారు. ఆయన వయసు 72 సంవత్సరాలు. ఆయనకు పుత్రుడు ఇద్దరు పుత్రికలు ఉన్నారు.

స్వాతంత్ర్యోద్యమం పికి పూర్వం ఆయన జాతీయ కాంగ్రెస్‌తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి కాంగ్రెస్ మహాసభకు హాజరవుతుండేవారు.

ఆంధ్రదేశ్ అవతరణకు పూర్వం తెలంగాణ ప్రత్యేక తెలంగాణ మహాసభ సమావేశాలలో ప్రముఖ పాత్ర వహించారు.

మిగిలిన వాయకులతో పదవుల వ్యామోహాలలో ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తరువాత ఆ ఉద్యమానికి అవాంతరాలు కల్పించే ప్రయత్నాలు కొంతమంది మధ్యలో శీలచ్చయ్యగారు ముఖ్యులు

పట్టభద్రుల నిరుద్యోగుల పారిశ్రామికరంగానికి వ్యాప్తి

నక్సలైట్ పార్టీ హెచ్చరిక

కలకత్తా జూన్ 17 (యు ఎన్ ఐ)

పరిశ్రమలలోని కార్మికులతో కలిసి మన ఉద్యమం జరపవలసినదనీ, "నిరుద్యోగుల నిరుద్యోగం గ్రామీణ ప్రాంతాలనుండి పారిశ్రామిక ప్రాంతాలకు వ్యాపించేలా చేయాలనుకుంటే నక్సలైట్ సిద్ధాంతాలను అర్థం చేసుకోవలసి వస్తుంది" అని నక్సలైట్ పార్టీ హెచ్చరిక చేసింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు కామ్రేడ్ సరోజ్ దత్తా ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో భారతీయ కార్మికోద్యమం ఏ విధంగా పనిచేయాలి అనే విషయంపై కమ్యూనిస్టు పార్టీలకు సలహాలు ఇస్తూ ఆ తరువాత పార్టీల కార్మిక సంఘాలు అభివృద్ధి నిరోధక శక్తి యుగా మారకుండా పెట్టుబడిదారులు బ్రిటిష్ జమీందారులనీ గుర్తించవలసి వస్తుందనీ నక్సలైట్ రివిజనిస్టు శక్తి "దేశద్రోహి" తరహా పంచుకు చేరుకున్నదనీ.

తిలజాలా మే కార్మికవర్గంలో ఈ చీలికను పెంచేందుకు రెండు కమ్యూనిస్టు పార్టీలు దనిని సాధనాలు జరుపుతున్నాయనీ "మార్క్సిస్టు కాకుండా పార్టీ కార్మికులలో లేకపోవడం మహా తప్పు ఈ తప్పుకు వారు తగిన మూల్యం చెల్లించవలసి వస్తుంది" అని పత్రిక హెచ్చరించింది.

కార్మికులలో ఉన్నచీలిక కాగ్రెస్ నిర్మాణ సమస్యతను పరిష్కరించకుండా కార్మికులను సంఘటితం చేయడం కుదరదని ఆ పత్రిక పేర్కొన్నది.

గిరిజన ప్రజలను రెచ్చగొట్టిన ఇద్దరు నక్సలైట్ అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17

గాజులుండి తాలూకాకు చెందిన పురుషోత్తం పట్నాయక్ గ్రామ పరివారాలలో గిరిజనులను పభుత్వంపై రెచ్చగొడుతున్న ఇద్దరు నక్సలైట్లను పోలీసులు అరెస్టు చేశారు. రూపాయలను నాణాలలోనికి మార్చి నక్సలైట్లు గిరిజనులకు తులు, కిలోతో దండి చేశారు. ఉద్యోగి సోగవుని ఊరి వెలుపలికి వెంట తీసుకు వెళ్ళి అతడిని నక్సలైట్లు గాయపరిచారు. కార్మికులే కార్మికులను దండుకొనే పరిస్థితి నిల్పించవలసిన ఆ పరిస్థితి నెలకొన్నది.

NATARAJ 70 MM

నేడే మధ్యాహ్నం 3-30 కు విడుదల

ఎమ్ జి ఎమ్ వారి

"ఫ్లైర్ అప్"

(మెట్రో కలర్)

RAQUEL WELCH IN "FLAREUP"

MOST MEN WANT TO LOVE HER... ONE MAN WANTS TO KILL HER!

JAMES STACY

ప్రదర్శనలు: 3.30, 6.30 9.30

త్రిధాభూమి

జూల్స్ రిమ్మెట్ కప్పుకోసం మూడు దేశాల గట్టి పోటీ

మెక్సికోసిటీ జూన్ 17

ఇక్కడ జరుగుతున్న ప్రపంచ సాకర్ చాంపియన్‌షిప్ సెమీఫైనల్స్ పోటీలలో బ్రెజిల్ పశ్చిమ జర్మనీలు ఫైనల్స్‌కు చేరుకోవడం ఖాయమైనట్టే. వీరు పరస్పరం ఉరుగ్వే లోను, ఇటలీతోనూ యీ రోజు ఆడుతున్నారు.

బ్రెజిల్, ఇటలీ, ఉరుగ్వే దేశాలు యిప్పటికిముందు రెండుసార్లు ప్రపంచ సాకర్ చాంపియన్ షిప్ గెలిచిన మూడవ సారి గెలిచి విదేశము స్థానమైన బంగారుతో చేయబడిన ప్రపంచ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ ట్రోఫీ జూల్స్‌రిమ్మెట్ కప్పును తమ స్వంతము చేసుకోవచ్చును. అందుకోసమై ఈ మూడు దేశాలు అత్యంతా పట్టుతో పోటీపడి యీ సంవత్సరము విజయము సాధించాలని చూస్తున్నవి.

బ్రెజిల్ జట్టులో పీల్, జైర్, టాస్టావ టి ప్రపంచ ప్రఖ్యాత సాకర్ ఆటగాళ్లున్నారు. బ్రెజిల్ 20 సంవత్సరముల తరువాత ఉరుగ్వేతో ఆడుతున్నారు. ఉరుగ్వేతో అప్పుడు ఓడిపోయింది బ్రెజిల్ జట్టు (టెయిరీ "ఆనాటి దుఃఖం పులకరు యీనాటి ఆనంద భాష్పాలుగా మారుస్తారని" అన్నారు.

ఇంతవరకు మందకొడిగా ఆడిన ఇటలీ జట్టు క్రిందటి క్వార్టర్ ఫైనల్ లో మెక్సికోను 4-1గోలులతో ఓడించింది. క్రిందటి చాంపియన్ అయిన ఇంగ్లండును 3.2 గోలులతో జయించి పశ్చిమజర్మనీ ముందంజ వేసింది వీరు కూడ యీ ట్రోఫీని తప్పక జయిస్తారని అంటున్నారు.

84వ వింబుల్‌డన్ టెన్నిస్‌పోటీలు జూన్ 22న ప్రారంభం

లండన్, జూన్ 17

ఇండియా ప్రఖ్యాత టెన్నిస్ ఆటగాండ్రు జాయిదీప్ ముఖర్జీ పాకిస్తాన్ ఆటగాడు హరూన్ రహీంతోనూ, పేస్ జీత్ లాల్ అర్జెంటినా ఆటగాడు పాలాస్‌తోను యిక్కడ జూన్ 22నుండి పారంభిదువుతున్న వింబుల్‌డన్ టెన్నిస్ చాంపియన్ షిప్ మొదటి రౌండులో పోటీలలో ఆడతారు.

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యీ వింబుల్‌డన్ టెన్నిస్ పోటీలలో యిది 84 వ చాంపియన్ షిప్.

ఆస్ట్రేలియా దేశస్థుడునూ "గ్రాండ్ స్లామ్" చాంపియనునూ, గత మూడు సంవత్సరములు వరుసగా చాంపియన్ షిప్ గెల్చుకొన్న ప్రపంచ ప్రఖ్యాతి చెప్పిన ఆటగాడయిన రాడ్ లేవర్ పురుషుల సింగిల్సు "డ్రా" లో ప్రథమస్థానము యివ్వబడింది. రాడ్ లేవర్ యు నైటెడ్ స్టేట్సునుండి యీ పోటీలో పాలుగొంటున్న సీడ్ తో సెంటర్ కోర్టులో ఆడి యీ చాంపియన్ షిప్‌ను ప్రారంభిస్తాడు.

పురుషుల సింగిల్సు పోటీలలో ఆస్ట్రేలియా ఆటగాడును క్రిందటి సంవత్సరపు సింగిల్సులో ఓడిపోయిన న్యూనూంబర్‌కు ద్వితీయస్థానము యివ్వబడింది అమెరికా ఆటగాడు ఆర్ ఏషకు మూడవ స్థానము టోనీ రోచ్‌కు 4 వ స్థానములను యివ్వబడినవి.

ఆస్ట్రేలియా దేశస్థురాలునూ క్రిందటి సంవత్సరపు వింబుల్‌డన్ స్త్రీల చాంపియన్ అయిన శ్రీమతి మార్గరెట్ కోర్టుకు స్త్రీల సింగిల్సు పోటీలలో ప్రథమ స్థానమును, అమెరికా దేశపు స్త్రీల చాంపియన్ అయిన బిల్లీజీన్ కింగ్‌కు ద్వితీయ స్థానమును యివ్వబడింది.

ఇంగ్లండు 127 పరుగులకే ఆల్ అవుట్

రెస్టాఫ్‌దివరల్డు 2 వికెట్లకు 115 పరుగులు

లండన్, జూన్ 17

"రెస్టాఫ్ ది వరల్డు" జట్టులో ఇంగ్లండు క్రికెటుజట్టు ఆడనెయున్న ఐదు క్రికెట్టు "టెస్టు" మాచ్‌లలో మొదటి టెస్టు యీరోజు యిక్కడ "లార్డ్స్" క్రికెట్టు మైదానంలో ప్రారంభమయింది.

ఈ టెస్టుమాచ్ రేపు ప్రారంభించవలసినదిగాని ఇంగ్లండు దేశపు జనరల్ ఎన్నికలు రేపటినుండి ప్రారంభిస్తున్నవి గనుక యీరోజే యీ మాచ్ ప్రారంభించారు రేపు ఆట ఉండదు.

ఇంగ్లండు యీరోజు ఆటను ప్రారంభించి 127 పరుగులకే అందరూ అవుట్ అయినారు. ఇంగ్లండు జట్టు నాయకుడైన ఇల్లింగ్ వర్తు ఒక్కడే బాగా ఆడి 63 పరుగులు సాధించాడు.

"రెస్టాఫ్ ది వరిలు" జట్టు నాయకుడురూ, ప్రపంచ ప్రఖ్యాతి క్రికెటరునూ అయిన గారీ సోబర్స్ 21 పరుగులకే 6 వికెట్లను తీసికొని ఇంగ్లాండు జట్టు పతనానికి దారితీసాడు

"రెస్టాఫ్ ది వరిల్డు" జట్టు తమ మొదటి యిన్నింగ్స్‌లో 2 వికెట నష్టానికి 115 పరుగులు చేసేవరకు ఈరోజుకు ఆట ముగిసింది.

డైజెస్ట్‌క్విజ్ నెం. 1

మొత్తము బహుమతుల విలువ రూ. 24,000

ప్రథమ బహుమతి
అన్ని వాపులకు రూ॥ 18 000
ఒకటి నుండి వాలుగు తప్పుల వరకు రూ॥ 5,000

పోస్టల్ మరియు లోకల్ ఎంట్రీలు 25-6-70 రాత్రి 12 గం॥ వరకు స్వీకరించబడును.
కరెక్టు సొల్యూషన్ 28 6 1970

ప్రత్యేక బహుమతులు
మొదటి 200 బహుమతి గ్రహీతలకు మొత్తము రూ. 1000 విలువ గల Cash రిసిట్‌లు పంపబడును.

రుసుము ఎంట్రీ వొక్కంటికి రూ. 1/- ఐదు ఎంట్రీలకు రూ. 4/-
(నిజమైన నిపుణతకు పరీక్షయిది అని సుప్రీంకోర్టు తీర్మానం)

16 కాలం

1 కోలలు పహిలా భోగాను వ్లవనుల... ... లనలన
విసరణాలు ... లకు దురాచారులు రెచ్చగొటబడుట
సమాజద్రోహులు లుషితము చేయబడును
(పుస్తకము కావ్యము)
2. ఉత్తమ పురుషులయందు చెడ... ... లోపాలేదు
శకులు బుదులు
3. దేశములో పలు శాంతిని బయట దండయాత్రలను నివారించుట ఎట్టివి తిరువాతి యోచించవలసిన.....
(పశ్చి-పనుష్య
4 "ఆనంద తో" వారు తమ టోపీలను పైకి ఎగురవేసారు... కొమ్ములమీద వేలాడదీసినట్టు
(బ్రహ్మానందమాయ)
5 శక్తి దేశ కాలములలో... శేషుస్కారము
(శక్తి-కాలము
6 చిరుతిపులికూడా పిలిచడానికి చెందిన జంతువే కిట్టి పులులంత బలవంతమైన జంతువు కాకపోయిన పెద్దపులి కంటే.. జంగువే
(చూగుకెన-తెల్లవెన
7. బంతియాటలో ఒక చేతితో బంతిని గొట్టినప్పుడు దాని యాపలి తొడను మీద చేతి మోయునట్లుగా... వొంచుట పహాడము
(శిరుమెడ
8 మనం స్వాతంత్రము పొందుటకు ముందు... ద్వారా పని చేయవలయును.
(శాసనము, సమశిక్షణ)
9 పారిశ్రామిక విసుపుల ధరలను అదుపులో పెట్టడానికి పభుత్వం దగ్గర కొన్ని.... వ్యాయి
(ఉపాయాలు-ఆయుధాలు)
10 ప్రత్యేకమైన మనము మంజీరము సర్వములలోను పొందుము
(పొందుము మంజీరము)
11 సాధనపుటాలను పటించేటప్పుడు ఏమాత్రం ఊపిరి బిగబట్టకుండా పోరాడాలి
(జంకుకుండ భయపడకుండా)
12 యుద్ధాన్ని ప్రారంభించేది ప్రజలు కాదు... ... ...
(పభుత్వము-పరిపాలన)
13 ఇలుకటవలెన్న... చేయింపవలెన్న అనేవి పశ్చాయము లేనిది కొనసాగదు
(వివాహములు అభిప్రాయములు)
14 గొప్పవారి పిల్లల పూర్వ అయిన తిరువాతి వారిని గురుదక్షిణ కింద బహుమతులు యిచ్చేవారు.
(విద్య-చదువు)
15 ప్రతివాడు జీవితంలో....ఏదో ఒక అనుభూతి పొందుతూనే ఉంటాడు
(ఎప్పుడూ అప్పుడప్పుడు)
16. పుస్తకాలు అన్నవి కాని చాలా ఆలస్యంగా వచ్చినవి అవి వచ్చేటప్పటికే ఆ వార్తలన్ని.... (పాతపడిపోయినవి తెలిసిపోయినవి)

గమనిక :- పై పేర్కొన్న వాక్యాలు ముద్రిత పుస్తకాలలోనివి రచయితలు ప్రయోగించిన పదములే నిక్షిప్తమైన జవాబులు ప్రతిరంగు పదాలలో వొకటి రచయిత ఉపయోగించబడినది. ఇంకోపదము పూరించబడినది. సుప్రీంకోర్టు తీర్మానం ప్రకారం యిది విజ్ఞమైన నిపుణతను పరీక్షించే సాధన.

డైజెస్ట్‌క్విజ్ నెం. 1. అధికార ఎంట్రిఫారము
మొత్తము బహుమతుల విలువ రు. 24,000 ముగింపు తేది. 25-6-70

చిరునామా: డైజెస్ట్‌క్విజ్ నెం 1.
166/D సరోజినీదేవిరోడ్. సికింద్రాబాద్. ఆ. ప్ర.

గమనిక :- 1 జవాబు కాలిగొన్న పదాన్ని కొట్టివేయండి.
2 ఒక్క కూపనే పంపించుట యితరి కూపనులు క్యాన్సిల్ చేయండి.
